గోలకొండ పత్రిక

103556

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు-దక్కన్. REGISTERED No. M. 218

సంపుటము ౩ { ప్రభవ సంవత్సర మాఘ బ॥ ౫ శనివారము (౧౧ ఫిబ్రవరి ౧౯౨౮) { సంచిక ౭౭

ప్రాచ్య ప్రభువులు

యాత్రికుడు

ప్రాచ్య ప్రభువుల చర్యలు కడు చోద్యముగ నుండును. ఒక్కొకప్పుడు సిగ్గుచేటు కూడను. ఇరువది శతాబ్దమున ఆధునిక నడతలు, విజ్ఞానము, భావములు ప్రబలిన నేటికూడను సంస్థానాధిపతులు అనాగరికపు దినములందు జరిగెడుమాదిరిగ ప్రవర్తించుట శోచనీయము. కొలది కాలము క్రిందటనే సాంకేతనామము అగు "ఏ" గారి కేసులో వింతవింత చర్యలు బయటపడినవి. ఇందూరు మహారాజాగారు భోగపు వనితయగు ముంతాజుబేగము గారి సంబంధమున జరిపిన ఘటనలు, బొల్లాగారి హత్య మొన్న మొన్నటి గాథ. ఇద్దరు భార్యలుండగా మూడవదియగు మిల్లరు మహిళా కల్యాణము చేసికొనెను. భరతపూరు ప్రభువు రాజాకిషన్ గారి మేనల్లుని హత్య రాజాగారి యనుమతితో క్షత్రియగు నొకభిల్లు కన్నెకు తంత్రముచే జరిగినది. ప్రజాహిత కార్యముల పట్ల నిర్లక్ష్యభావము, స్వార్థపరత్వము నిరంకుశ ప్రవర్తనము వైచర్యల వలన వెల్లడియగుచున్నది.

అమిత వ్యయము

ఆడంబరములకై వెచ్చించు ధనమునకు మితిలేక యున్న. ఈ దుర్వ్యయము పాశ్చాత్యుల గాలిసోకుటచే పరిమితి వృద్ధియాయెనది. ఒక సంస్థానాధీశుడు తన ౨౦ మైళ్ల చిల్లర భార్యల నావాసముకై ౯౦౦ మోటారు కారుల నుంచియుండెను. పలువిధములగు నవ్వాను సొత్తు మీదకొనుట యొక ప్రభుని వ్యసనము యుండెనట. అందుచే యొకొక్కప్పుడు క్రొత్తవడిన దినుసులను తుప్పలు తుప్పలుగా కొనుటయు, ప్రాతదినుసుల ప్రోగులను వేలము వేయవలసి వచ్చుచుండెనట. ప్రభువువారే స్వయముగ వేలము పాటపాడుచుండిరట. ఒక దినమున ప్రభువు మోటారు ఏజంట్లకు, నగల కొణపు ఏజంట్లకు లక్షల రూపాయిల ఆర్డరుల నొక్కసారి యిచ్చుచుండిరట.

చదువు సంస్కారాలు

ఇంగ్లండులో చదువుకొనుచున్న యొక రాజకుమారుని వివాహమునకు పరిమితియే లేకుండెను. ఆంధ్రమ నగరపు "నోరసు కన్నెలు" కు [గానవృత్యముల సభపు నాటకరములు] వివిధ పానీయములు, భక్ష్యములు, భోజ్యములతో గూడుకొనిన విందులు జరుగుచుండెను. ఈ యువకుడు మరణించిన వెనుక యీతని ఋణములు నన్నిటిని యీతని తండ్రి తీర్చవలసివచ్చెను

క్షౌరమునకు ౧౦౦౦ రూపాయిలు

జోధపురపు మహారాజాగారు మంగలివానికి క్షౌరమునకొసగు ధనము ప్రపంచమున నింకెవ్వరును ఒసగి యుండలేదట! ఈ ప్రభుని ప్రధాన నగరము బొంబాయి నగరమునకు కొన్ని వందల మైళ్ళ దూరమునున్నది. ప్రతి పర్యాయము, క్షౌరమునకు బొంబాయినుండి యొక మంగలివానిని పిలుపించుచుండెదరు. వాని దారిబత్తెములు, మొదటి తరగతి రైల్వే ఛార్జిలు గాక ౧౦౦౦ రూపాయీ లొసగుచుండిరి. తీరా, నగరము చేరునప్పటికి రాజాగారు రాచకార్య నిమగ్నులై యున్నారు. రెండవ దినము రావలెను. మరుసటి దినము రాజాగారు వేటకు వెడలిరి. తరువాతి దినము మంగలిగారు దయచేయవలెను. అక్కడ పటిదినమున రాజాగారస్వస్థులై యున్నారు. కాని కొంచెము సుఖముగ నున్న వెంటనే పనిజరుగును. వారము దినములు గడచినవి. కాని ప్రభువుగారు క్షౌరమునకు విరుద్ధోసగుచున్నారు. కావ, తీరులేదు, ఇట్లు ౨ మాసములు గడచెను. మంగలివాని పుణ్యము ఫలించినది. నిలిచిన దినములకు ౫౦ రూపాయిల ఫీజు మొత్తముమీద ఒక్క క్షౌరమునకు ౫౦౦ పౌనులు లేక ౭ వేల రూపాయిలుచే జిక్కెను.

బంగారు మంచములు

ఇంకొక సంస్థానాధిపతికి సువర్ణ తల్పముల యందు వేడుక దానికై లక్షల రూపాయిలు వెచ్చించెను. షాజహాను చక్రవర్తి మణులతో దాపిన స్వప్నమందిరము నొకటి నిర్మించెనట. ఆవివిధ మణులలో తన ముద్దుపెంపు భార్యయగు ముంతాజ మహాల్ రూపరేఖా విలాసములు లెక్కకు మిక్కుటమై ప్రతిఫలించునట. గాంచి ఆనందించుచుండెనని యాతని కోరిక

సువర్ణ వర్షము

ఇప్పటికిని బొంబాయి, కలకత్తా నగరములలో బంగారు హొంసల కోళ్ళ మోటారు కారుల గాంచవచ్చును. శ్రీమంతులును, ప్రభువులును సుప్రసిద్ధ భోగపు స్త్రీల మేజువాణీల కొసగుదవ్వు పారము నాట్యరంగమున గోషార్ జాము, "కస్తూరి తిసాలుక నకాభిషేకాలు" జరుగుచుండును. సంస్థానాధిపతులారవులకై చెప్పనలవిగాని బహుమతులొసగుచుందురు. ఇటీవల కామె కలకత్తాలో ఐసించు సుందర సుమనము కూడ నొక దేశీయ ప్రభునిదే

ఊరేగింపుల ఆడంబరము

ఇక ఊరేగింపు వైభవము గూర్చి శ్లేషగా చెప్ప నక్కరలేదు. సింగారించిన నూఱు మదగజములపై బంగారు హౌదాలలో, మణిమకుట ధారులై, సువర్ణచేలముల ధరించి, కులుకుచు, పోవుచు మెరయు, బారుల దీరెడు సంస్థానాధీశులు, వైస్రాయి, డ్యూకు ఆఫ్ కనాటు యొక్క ఉత్సవ వైభవము, ఎన్నటికిని మరువలేదు.

దర్బారు దర్జా

తిరుపతి దర్బారు సమావేశము జరిగెను దీని ప్రతిభ వర్ణింప నలవికాదు. షాజహాను చక్రవర్తి దర్బారుకై నిర్మించిన దివాని ఆమ్ అను మాను రీతి ఫెం పొందించి ౫ వేల అతిథులకు పరిపోషణముల జేసిరి ఆరవణా ధగధగ మెఱయు దుస్తులతో, మణిమయ భూషణాలంకృతులై, సగర్వముగ, విందు వైభవముతో, ఎన్నడు మున్ను బ్రిటిషు రాజ్యమున కని విని యెఱుగని దర్జాతో దర్బారు చేసిరి

ధనని క్షేపములు

ప్రతి రాజును ధనమును ప్రత్యేకముగ, పాశ్చాత్యులవలె బ్యాంకులలో గాని, స్టాక్సు, షేర్సు, బాండ్సు, లో గాని యుంచక, విలువగల సొమ్ములకు వినియోగింతురు. తొతలు, ముత్యాలు. నాటినుండియు తరతరములుగ నగలు, వజ్రములు వీరు భద్రముగ దాచిపెట్టుదురు సాధ్యమైనచో తామీ భూషణము పెంచ యుచును వృద్ధిపఱచ చుందురు ఇట్టి ఘన నిధుల వెల యు మహాల్యము శ్రీశ్రీ నిజాము ప్రభువుగారి కింగ్ కోఠిలోనున్న ధననిధి ౩ కోట్ల ౫ లక్షల పౌనులు అనగా ౪౫-౫౦ కోట్ల రూపాయిలని వదంతి.

ఒక ముచ్చట

శ్రీ శ్రీ మహబూబు పాషా గారి వద్ద ఒక గాజుముక్క యుండెనట అది కొగితములు ఎగిరి పోకుండ అదుముగా నుంచు చుండిరట. తరువాత దానిని పరీక్షింప, సానపట్టని రత్నముగ బయలు పడెనట

అద్భుత దానము

అంతేకాక ఒక చిత్రమగు గాథకలదు శ్రీ ప్రభువుగారి (మహబూబుపాషా) వ్రేలికి ౧౫ వేల రూప్యములు విలువగల ఉంగరమొకటి యుండెను. చేతులు కడుగుకొనుటకై పోవుచు ప్రభువుగారు దానిని తమ సేవకునికి పట్టుకొనుమని యిచ్చిరి ఆ సేవకుడు దానిని బహుమతిగ నిచ్చినారని భ్రమపడి, కాళ్లపైబడి కృతజ్ఞత దెలుప మొదలిడెనట! దీనియర్థమొక క్షణము వఱకు నైజాము గారికి బోధ పడలేదు తరువాత సేవకుని యభిప్రాయము గ్రహించి, యా ఉంగరమును గొనిపొమ్మని కటాక్షించిరట!

నిత్తనములు! ! ! చెట్లు!

మా కంపెనియందుగల విత్తనములు [గింజలు] చెట్లు మొదలైనవాటికి—తెలుగు—క్యేటలాగును ఆపేక్షించువారికి పంపబడును

వలయువారు — మ్యానేజర్,

"ఇంటరునేషనల్ సీడ్ కంపెని"

లాల్ బాగు ఫోర్టురోడ్డు,

బెంగుళూరు సిటి (దక్షిణ హిందూస్థానము)

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీ రెప్పుడైన యోచించితిరా: అట్టిముఖ్య వస్తువు రోగ నివారకమై దోష నివారకమై గాంచుట కనుక యెల్లరులకు విశదమే గదా.

అవి మీయొక్కతకెంత హేతు భూతమో యోచించితిరా? అట్టి కన్నుల యందట్టి రోగముండినను చాత్వారము సంభవించుచుండి అతిత్వరగ నలిపోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిర్మూలించు మందు యేది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద వజ్రపురాళ్లతో దొరుకును

రావల్ సులోచనములు కంపిని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

పీటర్ ఆయిల్ ఇంజినులు

వ్యవసాయిక, పరిశ్రామిక కార్యములకును ఎలక్ట్రికు కరెంటు నుత్పత్తి చేయుటకు నుపయోగించును.

1½ నుండి 2000 హార్సు పవరు గలవి. మరియు స్టాకునుండి తయారు చేయబడిన

పోర్టబుల్ పంపింగు సెట్సు

సింపుల్ టు స్ట్రోకు సైకిలు—సైజులు 5, 8, 12, 18, 24, 36 హార్సు పవరుగలవి.
కంబస్చను చేంబరులో వాల్వులుండవు.
షోర్టు స్ట్రోకు ఇంజినులవలన సక్రమ గమనములభించును.
మిక్కిలి లాభకరము. అత్యుత్తమమగు ల్యూబ్రికేషను.
పీటర్ పేటెంటు కోల్డు స్టార్టరు మూలమున యింజిను చలిలో కూడ వెంటనే పని చేయును.
నిపుణుల పరామర్శ అవసరములేదు. చౌక వంటచెఱకు.

వస్తువులు వెంటనే పంపబడును, నిజాం రాష్ట్రమంతటికీ ఒక్కరే సబేజంట్లు.

వలయువారు ఈ విలాసమునకు వ్రాయవలెను.

హైదరాబాదు జేనరల్ ఏజెన్సీ

బులిటిను బిల్డింగ్సు సికింద్రాబాదు.

ఒకసూచన

(ఒక హితైషి)

(౧) లోకల్బోర్డు సంఘములలో ఎన్నికల పద్ధతినారంభము చేయవలసినదనియు [౨] నగర పారిశుద్ధ్య [సఫాయీ] సంబంధమైన పన్నులను విధించి వాని నగరముల యుపయోగము కొరకే వినియోగించవలయుననియు [౩] జిల్లా లోకల్బోర్డు సంఘముయొక్క కార్యదర్శి ప్రభుత్వోద్యోగి కాక అధికారేతర సభ్యుడుండవలయుననియు మూడు సంస్కారములను ప్రయోగములోనికి తెచ్చుటకై వరంగల్లు జిల్లా ప్రజలు ప్రభుత్వమువారికి మహజరులను పంపుకొనినారు దానిమీద కొంత చలనము దేశమునందారంభమైన సంగతి పత్రికా పాఠకులకు తెలిసియున్నది

ఇటీవల లోకల్బోర్డు సంఘములలో ఎన్నికలు కావలయునని ప్రార్థన గుల్బర్గా జిల్లా ప్రజలును, ఉస్మానాబాదు జిల్లా ప్రజలును మన ప్రధాన మంత్రిగారి సమ్ముఖమున చేసికొనియున్నారు. అందునకు శ్రీవారు అనుకూలముగా శ్రద్ధవహింతుమనియు, ఈకోర్కె అంగీకారము కాదగినదే యనియు సెలవిచ్చియుండిరి. అయినను ఇంతమాత్రమే మా పనియైనదని తలంపకూడదు. మూడు జిల్లాల వారీ సంస్కారమును కోరినవారైనను ఇంకను [౧౫] జిల్లాలుకలవు. ఈ పన్నెండు జిల్లాలవారును ఈ సంస్కారమును కోరి ప్రభుత్వమువారికి మహజరులను పంపినచో ప్రభుత్వమువారు ఇంక యెక్కువ శ్రద్ధగా దీని నాలోచింతురు. కాని తక్కిన జిల్లాలవారు ఈపని ఎవరి ప్రేరణ లేకయే చేయరేమో? కనుక ఈ విషయమున ముఖ్యులగు వారెవరైన పనిబూని యత్నించుట అవసరమని నాతలంపు

ఐనచో ఈ పనిచేయవలసిన వారెవరు? నా యభిప్రాయమున ఎవ్వరీ సంస్కారమును మొట్టమొదట ఉపక్రమించినారో వారే సర్వవిధముల తగినవారు. వరంగల్లు నగరమునను హనుమకొండ యందును కొందరు న్యాయవాదులు ఈ విషయమున పని చేయబూనినచో కష్టము లేదు.

ఇటీవల మహాఘనత వహించిన మన ప్రభువుగారు రమజాను నెలలో పూర్తిగా అన్ని కార్యాలయములు మూసియుంచ నాజ్ఞాపించినారు కనుక అధమము నలుగురు వకీళ్లయినను హనుమకొండ వరంగల్లులవారు ఈ విషయమున కృషి చేయుటకు వీలుకలదని నమ్మెదను

పైన చెప్పిన మూడు జిల్లాలు కాక మిగిలిన ౧౨ జిల్లాలు పేళ్లివి. ౧. కరీంనగరము ౨. అదిలాబాదు ౩ నల్లగొండ ౪ మహబూబు నగరము ౫. మెదకు ౬. నిజామాబాదు ౭ రాయచూరు ౮ బీదరు ౯ ఔరంగాబాదు ౧౦. బీడు ౧౧ పర్బణీ ౧౨. నాందేడు అనగా ౬ ఆంధ్రజిల్లాలు ౧, కర్నాటక జిల్లా ౫. మహారాష్ట్రజిల్లాలు మిగిలియున్నవి. ఈ పన్నెండు జిల్లాలలో ౪, ౬, ౭, ౯, ౧౧, ౧౨, మొత్తము ౬, జిల్లాల ప్రధానస్థలములు రైలు స్టేషనులే కనుక ప్రయాణ కష్టము లేనేలేదని చెప్పవచ్చును. తక్కినవానిలో కరీం నగరమునకు హనుమకొండనుండియు, నల్లగొండకు భోనగిరి హైదరాబాదు నుండియు, బీదరుకు మెదకు జిల్లా ప్రధాన స్థలమగు సంగారెడ్డికి హైదరాబాదునుండియు, బీడు అదిలాబాదుకు వేరువేరు రైలు స్టేషనులనుండియు మోటారు సర్వీసులు కలవు. ఇద్దరు వకీళ్లజట్టు ఒకపద్ధతి ప్రదేశములకును మరియిద్దరి జట్టు మరియొక ప్రదేశమునకు వెళ్లినచో ౧౫ దినములలో పని పూర్తియై అన్ని జిల్లాల నుండి మహజరులు ప్రభుత్వమువారి కందగలవు. సంస్కారమును ప్రక్రమించిన ఆంధ్రులకు గొప్ప గౌరవము కలుగును. ఈ యొక కార్యమునకైనను నిజాం రాష్ట్రమున వారు ముందంజ వేసిన వారగుదురు.

మా యభిప్రాయమున నిట్టి కార్యమునకు పూనదగినవారు వరంగల్లు న్యాయవాదులలోని శ్రీయుతులు మాదిరాజు రామకోటేశ్వరరావు, వరద రంగరావు టి వరదరాజులుగారు జమలాపురపు గోపాలరావుగారును తగినవారు. రాష్ట్రమునంతను ప్రోత్సవకోశమువారి లేనిచో అధమము మిగిలిన ౬. తెనుగు జిల్లాలలోనైన సంచరించవచ్చును. ఆంధ్రజిల్లాలనైనను మేలుకొలిపిన వారగుదురు. అంతేయు వీలులేదేని, వరంగల్లు జిల్లాలోని అన్ని తాలూకాల ప్రధాన స్థలములు తిరిగి అచ్చట సభలుచేసి జనులకు లోకల్బోర్డు సంఘముల సంస్కారములను బోధించుటకైన చేయవచ్చును. ఈ మాత్రము పని చేయనిచో మన ఆంధ్ర దేశమునకు చాల న్యూనతయని నాతలంపు. ప్రఖ్యాత దేశాభిమానుల యుదాహరణము శ్రీరామకోటేశ్వరరావుగారి కన్నుల యెదటే వారి బంధుజాలములలోనే యున్నది! ఈ విషయమున ౧౫. దినములైన త్యాగము చేయువారు సిద్ధపడనిచో మనము దురదృష్టవంతుల మగుదుము. వారు సిద్ధపడినచో తక్కినవారు కొందరు తప్పక వెడలెదరు. శ్రీ రాజేశ్వరరావు బి ఏ ఎల్ ఎల్ బి. వంటివారు ప్రజాభిమంతులున్నారు. వీరికి ఇతర జిల్లాల విషయమున కావలసిన దంతయు కేంద్రసంఘ కార్యదర్శి తెలుపగలడని మా విశ్వాసము? ఏమందురు?

వెలువడినది ! త్వరపడుడు !

రెడ్డికుల నిర్ణయచంద్రిక

రెడ్లు క్షత్రియులని సప్రమాణముగా నిరూపించు నుత్తమ గ్రంథము. అనేక పండితులు సదభిప్రాయమిచ్చియున్నారు. ప్రతి రెడ్డియే కాక ప్రతియాంధ్రుడును చారిత్రిక దృష్టితో చదువ దగిన గ్రంథము.

౧౯౦ పుటలు ... ఉత్తమ కాగితములపై ముద్రింపబడినది.
రెండు పటములు ... ఆర్టు కాగితములపై ముద్రింపబడినవి.

బ్ర॥ మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రిగారు
౧౬ పుటల యుపోద్ఘాతము వ్రాసియున్నారు.

వెల తపాలా ఖర్చులు గాక ౧-౮-౦ మాత్రమే.

రెడ్లు, హైహయులు, పల్లవులు, రాష్ట్రకూటులు, కాకతీయులు, చోళులు, చాళుక్యులు అందఱు నొకటేయని సప్రమాణముగా నిరూపించు చారిత్రిక గ్రంథము

దొరుకు స్థలము—
మేనేజర్ గోలకొండ పత్రికా కార్యాలయము
తూప్ బజారు, హైద్రాబాదు దక్కన్.

రంజాను నెల సెలవులలో
ఆంధ్రోద్యమ ప్రచారము

౧

రాబోవు ౨౧. ఫర్వర్దీనుండి నెల దినములకంటె హెచ్చుకాలమువరకు మన ప్రభుత్వమువారు రంజాను సెలవుల నొసగియున్నారు ఈ సందర్భమునందు దేశకార్య తత్పరులగు వారు ఎంతో పనియైనను చేయ వీలుకలదు.

మన రాష్ట్రములోని తెలుగు జిల్లాలయందు ఇదివరకు మొదలు వ్యాపించిన గ్రంథాలయోద్యమమును బలపరచుట చాల అవసరమైన పని ఎన్నియో గ్రంథాలయములు నిర్జీవావస్థయందున్నవి కొన్ని నామమాత్రావశేషములైన పేరుని సంకటముతో నుచున్నది. కనుక దేశమున గ్రంథాలయములుండిన ప్రతి స్థలమునకును ఉత్సాహవంతులగువారు వెళ్లి వాని స్థితిగతులను తెలిసికొని గ్రామస్థులకు గ్రంథాలయముల ఉపయోగమును బోధించవలసి యుండును క్రొత్త స్థలముల గ్రంథాలయములను, పఠన మందిరములను స్థాపించవలసి యుండును

ప్రజా సామాన్యమునకు ఉపయోగకరములగు విషయములగూర్చి, పెద్దపెద్ద గ్రామములలో తెలుగు భాషయందు ఉపన్యాసముల నొసగుట చాల అవసరమైన పని మాతృభాషాభివృద్ధి పత్రికలను చదువుట వలన లాభములు, దేశాభిమానము, స్త్రీవిద్య అతిబాల్య వివాహములు, పెండ్లిండ్లలో దుర్వ్యయముల, రైతుల ఋణబాధలు, ప్రభుత్వము వారేర్పరచిన వ్యవసాయ శాఖవలన లాభములు, పరపతి సంఘముల ఉపయోగములు సంఘ సంస్కరణావశ్యకత మున్నగు విషయముల జనులకు బోధించుట చాల లాభప్రదములగును

గ్రామములందుండు శాసనముల ప్రతులను, లిఖిత పుస్తకములను సంపాదించుటయు, మన దేశీయుల ప్రస్తుత స్థితిగతులను తెలుపు చిన్న పుస్తకములను జనులకు విక్రయించి వాని యుపయోగమును వారికి తెలుపుటయు, మన పత్రికలకు చందాదారులను సంపాదించి, ఆ పత్రికల యుద్దేశములను తెలుపుటయు మన పత్రికలకు మిక్కిలి యెంతయు యోగ్యత కలుగును

ఈ పద్ధతి నవలంబించుట వలన సులభముగ ఎంతయో సేవచేయ వీలుకలదు. దేశములోని ఏకైక నగరమునందలి కాలేజి తరగతులలో జదువుచున్న విద్యార్థులు ఇతర ఉత్సాహవంతులగు యువకులు పాఠశాలల ఉపాధ్యాయులు, వేయేల దేశాభిమానముగల ప్రతి విద్యార్థియును ఈవిధముగ పనిచేయు వీలు కలదు. మన రాష్ట్రమున నిజామాబాదు, మెదకు, నల్లగొండ, మహబూబు నగరము, వరంగల్లు, కరీంనగరము, ఆదిలాబాదు, అత్రాఫ్ బల్దా మొదలగు ౮ జిల్లాలు కలవుగదా! జిల్లాకొక రొకరు చొప్పున సైనను వెళ్ళి పనిచేసిన చాలును. ఒకొక్క ఆంధ్ర యువకుడీ రంజాను సెలవులందు దేశకార్య సుశ్రద్ధాళువులై పనిచేయుట చాల లాభకరముగా నుండును.

మేము ప్రార్థించిన విధమున సేవచేయు గోరు వారికి మేము సర్వ విధముల సాయ మొనర్పగలము. అనగా పుస్తకములును, ఇతర లిటరేచరును (కరపత్రములు మొదలైనవి) పంపగలము ప్రత్యేక స్థితులలో ప్రయాణ వ్యయములను యియ్యగలము ఇట్టివారు వెంటనే వివరములు తెల్పుచు మాకు వ్రాయ ప్రార్థితులు

ఆంధ్ర పఠీరయ రెసిడెన్సి
హైదరాబాదు

మాడపాటి హనుమంతరావు
కార్యదర్శి

మాడ్రెన్ మోటార్ వర్క్సు

ట్రూపు బజారు రోడు, హైదరాబాద్.
మా గ్యారేజ్లో, కార్ బసెట్టా చాలచెయు బహో నిపుణులు
పెట్రోలు ఆయిలు ... ప్రతు ...
ధరలు ... ఒకసారి పరీక్షించి చూడుడు


ఇండియా గవర్నమెంటువారిచే నియోజితులు బొంబాయి గవర్నరు సర్ లెస్లీ విల్సనుగారి నేత్రపరీక్షకులు

Opticians by appointment to H. E. Sir Leslie Wilson, Governor of Bombay.

మానవునకు నేత్రములు ప్రశస్తమైన భగవత్ప్రసాదము. చూపుకును, అద్దములు వాడి వానిని చెఱచకుడు. సుశిక్షితులగు వారిచే సరియగు పరీక్షచేయక ఇయ్యబడిన అద్దములు వాడిన దృష్టికిని, ఆరోగ్యమునకును ప్రాణమునకును హానికలుగును.

మీ కండ్లను పరీక్షింప గోరిన గ్రాడ్యుయేటు సంబంధ ప్రవీణుడగు నేత్ర పరీక్షకుడు [యూ, యస్, ఏ] ఉచితముగా పరీక్షించును మా అద్దముల ధరలు సరసముగా నున్నవి. సుగుణ విశేషములు ప్రశంసా సహితములు

ఒకసారి వచ్చిచూడుడు ఎట్టిభయమ్ము యుండదు.



స్టాండర్డు ఆప్టికల్ కంపెనీ ఆర్మి ఆప్టీషియన్సు
రీడు బిల్డింగు ఆక్స్‌ఫర్డు స్ట్రీటు సికింద్రాబాదు.

[illegible] విషయములు

ఖైదీలఆహార నిరశనవ్రతము

ప్రొఫెసరు [illegible] అండమానునుండి [illegible] రాజకీయ ఖైదీలు ఆహార నిరశన వ్రతము [illegible] ఖైదీల పరిస్థితి తెలియజేయు [illegible]

అమీర్ అఘానిస్థాన్

[illegible] రాజ ప్రతినిధులు [illegible] ప్రయాణము [illegible] చేరిరి. అప్పటి వివేకశీలమగు [illegible]

[illegible] యుద్ధము జరుగనున్నదా?

[illegible] యుద్ధములతో గూడిన మోటారు [illegible] [illegible] తేదివాడు గొప్ప యుద్ధము జరుగనున్నటుల తెలిసికొని, [illegible] నుండి [illegible] సిద్ధులగుచు [illegible] చేయుచున్నవి

రిజర్వు బ్యాంకు బిల్లు

రిజర్వు బ్యాంకు డైరెక్టరేటు నిర్మాణమునకు సంబంధించిన ఉపతీర్మానమును నిరాకరించుటచే, బిల్లును వదలుకొనుటకు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి

హర్తాలు అనంతరము

కలకత్తాలో హర్తాల్ నాడు అరస్టు కాబడిన ౧౮ గురు విద్యార్థులను అలిపూరు కోర్టువారు విడచిపెట్టిరి. ఒకరికి రూ. ౫౦ జరిమానాను వేసిరి.

బెంగళూరు పురపాలక సంఘమువారు ఫిబ్రవరి ౩వ తేదీన కార్యాలయము పాఠశాలలు అన్నియు మూయబడినవని తీర్మానించి యుండిరి; కాని మునిసిపలు కార్యనిర్వాహకోద్యోగి తీర్మానమును అమలు జరుపలేదు కౌన్సిలువారు అతనిపై విశ్వాస రాహిత్య తీర్మానము గావించిరి.

కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజియందు హర్తాల్ నాడు రాని విద్యార్థులకు జరిమానాలు వేతుమనియు, స్కాలరుషిప్పులు గోల్పోయెదరనియు ప్రిన్సిపాలు గారు ప్రకటించలేదని కాలేజి పరిపాలక వర్గమువారు తెలుపుచున్నారు. హర్తాల్ గూర్చి ప్రిన్సిపాలు ముందె శ్రద్ధవహించి విద్యార్థుల శిక్షించుటకు నిశ్చయించి పోలీసు తెప్పించి యుండెనను వార్తకూడ అసత్యమనుచున్నారు

సైమను కమీషను మదరాసునుండి

సైమను కమీషనువారు ౧౭వ తేదీన మద్రాసునకు బయలుదేరి పిదప లాహోరు బోవుటకు ఏర్పాటు జేసికొనిరి. గుర్జనువాల మున్నగు కొన్ని స్థలముల జూతురు.

సైమనుగారి ప్రకటన

నేను ఇండియాలో అడుగుపెట్టిన వెంటనే కమీషనువారి తరఫున త్వరలో నొక ప్రకటన గావించెదనని చెప్పియుంటిని. మా పని మేము యెట్లు జేయుదుమో మా పని యెట్టిదో మేము పూర్తిగ గుర్తింపవలెనన్నా మేమిప్పుడు ఇండియాలో అన్ని ప్రాంతముల [illegible] అనుకూలముగ పరిస్థితులను [illegible] కొన్ని [illegible] తెలియజేయుచు [illegible]

[illegible]

[illegible]

[illegible] (సమిష్టి) [illegible] [illegible] ఆలోచన [illegible] దేశమునకు [illegible] విచారించునప్పుడు పార్లమెంటు [illegible] కొంచెము శ్రద్ధతో పరిశీలించి [illegible] దేశమునకు [illegible] క్షేమకరమని యు, అట్లుజేయుట న్యాయమనియు [illegible] సమిష్టి సభను [illegible] కేంద్ర శాసన సభకూడ వేరువేరుగ యిట్టి కమిటీల నియమింపవలెను. విచారణ సంఘమునందలి భారతీయశాఖ రాష్ట్రశాసన సభోప సంఘమువారై యుండుదురు. కేంద్ర శాసన సభోపసంఘమునందలి కొందరైనను అవసరపు సభ్యులుగ రాష్ట్రీయ సమావేశమునకు [illegible] తగిన యేర్పాటు జేసెనచో సంతసించెదను విచారణ సంఘమునందు భారతీయ శాఖలో అవసరమగునప్పుడు రాష్ట్రముల తరఫున గూడ మాట్లాడగల సభ్యులుండినట్లును మాతోనుండు భారతీయుల సంఖ్య యెక్కువ కాకుండునట్లు ఏర్పాటు జేసినచో మా యుద్దేశము నెరవేరును. పైన సూచించిన ప్రభుత్వమువారి ద్వారా వచ్చు సాక్ష్యముకాక యితర సాక్ష్యములగూర్చియు రిపోర్టు విషయమునను ఈ రెండు విషయములగూర్చి విపులముగా స్పష్టముగ చప్పదలంచితిని.

సాక్ష్యవిచారణ

సమిష్టి సభలో బ్రిటిషు శాఖవారును, భారతీయ శాఖవారును కొన్ని సమయములందు వేరువేరుగ సమావేశము కావలసి వచ్చుచుండును. ప్రత్యేకముగ మూసివేయబడు సాక్ష్యమును గూర్చినా సహోద్యోగులకు (భారతీయ సభ్యులకు) జెప్పదగిన విషయముల జెప్పి యెంతవరకట్లు ప్రత్యేకముగ నొసంగబడెనో కారణములను గూడ తెలిపెదను. నాయొక్క న్యాయబుద్ధియందు విశ్వాసముంచ మనిగోరుదును భారతీయ శాఖవారుగూడ అట్లే ప్రవర్తించుటకు తగిన అవకాశము లుండునని దలంచెదను

రిపోర్టుపంపు విధము

కమిషనువారు శిఫార్సులుజేసి రిపోర్టు బంపుటకు మాత్రము అధికారము గలదు ఆ రిపోర్టునందు ఇండియాలో ప్రచారమునందున్న అభిప్రాయములు ఆశయములను గూర్చి న్యాయముగ వివరింపదలచితిమి మాకు తెలియజేయ బడినంతవరకు రాజకీయ సంస్కరణముల గూర్చి నిశ్చయము-సూచనలుగూడ జేసెదము విచారణయంతయు తమ కేవిధమున మనస్కరించునో తెలుపవలసిన బాధ్యత ప్రత్యేకముగ బ్రిటిషు కమిషనరులపై గలదు శాసన సభోపసంఘమువారు సమిష్టి సభ యేర్పడినచో కేంద్రశాసన సభలకు రిపోర్టు చేయు [illegible]

[illegible] ప్రయోజనము [illegible]

[illegible]

గుల్బర్గా [illegible] విద్యాలయము

మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరుగారి సముఖమున విన్నప పత్రము

మొన్న మహారాజాగారు గుల్బర్గాకు పోయినప్పుడు విద్యాలయమువారిచ్చిన విన్నపత్రములో నిక్రింది విషయములుండెను "ఈ పాఠశాల ౧౯౧౪ వ సంవత్సరములో స్థాపితమయ్యెను. కాని దీనివృద్ధి ఇప్పటి పోషకులగారి కాలములోనే చాలవరకయ్యెను. ఇచ్చటి బాలుర మిడిల్, మెట్రికు పరీక్షలలో సుత్తీర్ణులగుట యేగాక కళాశాలలోను, విదేశ కళాశాలలలోను సత్తీర్ణులగుచున్నారు. ఈ పాఠశాల ఖర్చులు సంవత్సరమునకు ౧౦ వేలగుచున్నవి. మరియు ౧౩౩౭ ఫసలీనుండి ప్రభుత్వ విద్యాశాఖనుండి సహాయమునకై ప్రయత్నములు జరుగుచుండినను నింతవరకు విఫలములయ్యెను మహారాజాగారి నాయకత్వమున తాము సర్కారీ సహాయము పొందగలరని నమ్ముచున్నారు!!

మహారాజులుంగారి జవాబు

"ఈ పాఠశాలను నేను ౧౬ ఏండ్ల క్రిందట చూచియుంటిని ఈ కాలములో దీని వృద్ధి యాజమాన్యము పాఠశాలాధికారుల యొక్క సేవా ఫలితములు. జాతీయ పాఠశాలలు జాతీయ ప్రబోధముయొక్క గురుకులములు జాతీయ పాఠశాలలు దేశమునకు, దేశీయులకు లాభకారులు సర్కారీ పాఠశాలల కన్న దేశీయ పాఠశాలలలో దేశసేవ నేర్చుకొనుట కెక్కువ యవకాశములు గలవు. నూతన విద్యాలయాభివృద్ధి గుల్బర్గా పౌరుల విద్యాప్రియత్వమునకు నిదర్శనము. ఈ పాఠశాలలో విద్యార్థులకు, నీతి, గుణము, ముఖ్యముగా బోధచేయవలెను మీరు సర్కారీ అధికారుల నుండి కూడ సహాయము పొందవలెను సర్కారు విద్యాశాఖవారు మీ యవసరములను గూర్చి త్వరలో అనుకూలముగా నిర్ణయింప గలరని మీరు ఆశింపవలయును

ఈ పాఠశాల బాలురు దేశము యొక్కయు, యజమాని యొక్కయు విశ్వాస పాత్రముగ సేవను చేయుదురని ప్రార్థించు చున్నాను"

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర మాఘ బ॥ ౫

శనివారము

హడ్తాల్

హడ్తాల్ విషయమున సలిపిన ప్రయత్నములన్నియు సఫలములగుట సంతోషదాయకము. బొంబాయిలో హడ్తాల్ శాంతముగను విజయవంతముగను జరిగినది. కలకత్తాలో ప్రబలముగ నుండెను. మద్రాసులో తుంటరులు అల్లరిచేసినను తీవ్రముగ నుండెను. అలహాబాదులో హిందూ ముసల్మానుల మధ్య విభేదముల కల్పించిన ప్రయత్నములన్నియు విఫలమాయె, హోరుమని వర్షము కురియుచుండినను సభలు, ఊరేగింపులు నిరాటంకముగ సాగినవి. ఢిల్లీ నగరమందు, బహిష్కార ప్రకటనము నణచివేయ పోలీసులు సలిపిన యత్నములు విఫలమయ్యెను. పల్లెలు నగరములు, చిన్న సమితులు, ప్రబల సంఘములు, ప్రతి పక్షము వారు, ప్రతిజాతివారు సంశయమునకు తావులేకుండ, దృఢముగ కమిషను పట్ల తమ అసమ్మతిని నిరసన భావమును ప్రకటించిరి.

ఈ ప్రచండ బహిష్కారోద్యమము సైమను కమిషనువారి మైకము విదలించినది. భారతీయులు కేవలము వాక్శూరులని కొట్టివేయ వీలులేదని గ్రహించిరి. మిత్రభేదయంత్రము ఫలించదని నిర్ధారణ చేసికొనిరి. ఇక వాగ్ధోరణి మార్చవలెనని యెంచి క్రొత్త ఎత్తుగడలకు దొడంగిరి. సైమను దొరగారి తియ్యని మాటలతో కూడిన ప్రకటనయే యీ క్రొత్త యెత్తు. కాని సైమనుగారి చల్లనిమాటలు గాని, బెదరింపులు గాని భారతీయుల మోసపుచ్చజాలవు. వారి భావములు, అభిప్రాయములు, కార్యక్రమముగూర్చి మనము పొరబడుచున్నామట! ఈ తప్పుడభిప్రాయము తొలగింప నా ప్రకటన గావించిరట! ఈ ప్రకటన వలన గావింపబడు పర్సాటు భారతీయ కమిటీలకు కమిషనుతో సమానముగ ప్రతిపత్తి గలుగుచున్నదట.

కాని యీ తియ్యని పలుకు లెవ్వరిని లోబఱచలేవు. ఇట్టి ప్రకటనలు, వాగ్దానములు బ్రిటిషువారిదివఱకెన్నియో గావించియున్నారు. కాని వాని నతిసులభముగ, శీఘ్రముగనే భంగపఱచి యున్నారు. వారియాటలిక సాగవు. భారతీయుల ఆత్మగౌరవముతో నిరమిాదట చెరలాట లాడజాలరు.

ఇంతియేకాదు. ఈ ప్రకటనలోని వివిధ సూచనలు భారతీయుల సమ్మతి బడయజాలవు. శాసనసభ నిర్ణీత కమిటీ ఎన్నికలలో ఉద్యోగులుకూడ పాల్గొనుట; శాసనసభలో లేనివారిని కమిటీలో నియోగింప వీలు లేకపోవుట; రాష్ట్రీయ విచారణములలో కేంద్ర శాసన సభా కమిటీకి పరిపూర్ణ యధికారము లేకపోవుట; కొన్ని విధములగు సాక్ష్యముల దీసికొన వీరికి సంపూర్ణాధికారము లేకపోవుట; సైమను కమిషను, కేంద్ర కమిటీవారితో నేకగ్రీవముగ నివేదిక తయారుచేయుటకు ప్రయత్నింపకుండుట; మున్నగు విషయములను భారతీయులామోదింపజాలరు. సైమనుగారొసగు దానములను దోసిలొగ్గి గ్రహింపజాలరు. హరి దానములన్నియు కలిసి భారతీయుల కనీసపు స్వత్వములు కొంకిరియో లోటువడియున్నవి. ఈ క్షుద్రలాభముల కాశపడి, దేశగౌరవమును భంగపఱచజాలరు సుభాసచంద్ర బోసుగారు నుడివినటుల "భారతీయులు కోరునది స్వయం నిర్ణయాధికారమే". చెత్త బుట్టలో పాఱవైచుటకు శాసనసభ కమిటీ ప్రయాసపడి యొక నివేదిక తయారుచేయ నవసరము లేదు. భారతీయులు స్వతంత్రముగ వేరు ప్రణాళిక తయారుచేయ వలెను. బ్రిటిషువారు ఆ ప్రణాళికను గ్రహించవలెను. ఇదియె తుదిమాట ఇదియే అవసర విధానము. ఇది జరుగువఱకు భారతీయులు విధి విరామములేక, శక్తివంచనలేక, త్యాగములను లెక్కింపక పాటుపడుదురుగాక!

అపోహ

"ఒక్కమాట— పత్రికాధిపతులకు" ను వ్యాసమును "ప్రేక్షకుడ" ను సాంకేతిక నామముల వ్రాసిరి. పొరబాటుచే నది ప్రకటింపబడలేదు అందుచే పత్రికా సంపాదకులే దీనిని వ్రాసినవారేమోయని కొందఱి యపోహ. అట్టి అపోహ నమూగల వారిలో, పలుగిరి విలేఖకులకు "హైద్రాబాదు విలేఖరి" ఒకరు. కాని యీ వ్యాసమునొక్క— బాధ్యత ప్రేక్షకుడే వహించును. ఇట్టితేని, గోలకొండ సంపాదకులు "ప్రేక్షకుడు" వేషమవలని వారు కుట్ర యనుచుఁజెప్పను. అట్టియెనుచుంగాక ఆ వ్యాసము న ప్రకటించుటవలన పత్రికాధిపతి నాడు నగరమున [illegible] విలేఖకులు తలవుట విశేషము జరి/ అనుమానము కూడదు.

పత్రికాధిపతులను గూర్చినమాట

మీా పత్రిక ౩౮, ౩౯ సంచిక అందు నిజాం రాష్ట్రములోని పత్రికలనుగూర్చిన విమర్శనయును, తత్సమాధానము ప్రకటింపబడినది. ఒక విధముగా ఆ వ్యాసములు లాభకారియైనను, తీవ్ర చర్చలకు, వాదోపవాదములకు తావొసంగుచున్నవి. పత్రికాధిపతులుగ వారు ఈ చర్చకు తావిచ్చినందులకు విమర్శకుగారిని క్రిందిప్రశ్నలడుగ సాహసించినాడను.

విమర్శకుడుగారూ! నిజాం రాష్ట్రమున [illegible] పుకున్న వారెందరు గలరు? ఆంధ్రాంధ్రుల సాక్షరయేమి, ఇక నీ యాంధ్రులలో పత్రికా పఠనాభిలాష గలవారెందరు గలరు? చందాదారులు ఎందరున్నారు? వారిలో దబ్బిచ్చు మహాశయులెందరు.

కామబాను, వీర్యబంధు, మొదలైన ప్రకటనలు [ప్రకటనలన్న మీా కర్థము కాదేమో అశ్వగంధాదియెండ్లు] వెదకి ప్రకటనలని మీారెట్లు బుజువు [illegible] గలరు?

ప్రస్తుత కాలమున ఎంతమంది నవయువకుల నబలుడు వేశ్యాకాంతల వలలోన చిక్కికొని, అంటువ్యాధులు మున్నగునవి తగిలించుకొని వైద్యులు సవమినటుల, నవయుము, అజైవములు హార్థింపబడుచున్నారు. [illegible] కాబోలు.

ఓ విమర్శక మహాశయా! విసుగుతో పత్రికల నత్తావుర్ద్వాము పత్రికలను చదువ మీారు నిజముగా పత్రికలు విసుగు కలిగించునా. అన్ని పత్రికలు పోర్చి మంత్రిగారి "హాస్య" వలె నుండలేవు [illegible] యిందున్న విశ్వసనీయ సరిసమానముగా నున్నవా! అట్లు లుండనియెడల ఇక మీా తారతమ్య మొదలులకు పనికివచ్చును.

పత్రికాధిపతులకు బుద్ధిచెప్పునో వ్యాసకర్తయితా! పత్రికాధిపతులకు ఒక్కమాటయును తీరికలేని ఆ ఒక్కమాట యేమిటో వ్రాయక, తెనిపోని పొల్లు అక్షరముల నాలుగు పల్లించిన మీా వ్యాసమునకు విలువ యెంతకలదు.

వివేక విమర్శకా! నిజాం రాష్ట్రమున నొక పత్రికయున్నయెడల ఆదిని మొదలునుండి తెలుసుకొను ఈ రాష్ట్ర వార్తలేయుండ వలయుననియూ మీా యభిప్రాయము, అట్టైన మనిషి ఒక్కడు నిజాం రాష్ట్రవార్తలకై గోలకొండను రష్యా వార్తలకై ఆంధ్రపత్రికను ప్రతిపల్లెయందు జరుగు సమాచారమును చూడవలెనన్న ఆ యా పత్రికలకు చందాదారుడైన యెడల కొన్ని వేల రూప్యముల చందా కైనివ్వవలయును గదా! అట్టివారీ భూలోకమున లెక్కకొందరు గలరు! అందు ఈ పత్రికలను చదువువారెందరు? ఇక పత్రికా పోషణగూర్చి చెప్పనవసరమే లేదుగదా.

మీారువ్రాసిన వ్యాసము నరుదలి అర్థముతో గ్రహించి సోదర సంస్కరణకై ఈ రాష్ట్రమున నొక పత్రికాకాంక్ష భావమును దిరకాలము [illegible] [illegible] కాని పత్రికాధిపతుల కష్టము [illegible] మనవి చేయుచున్నాను.

[illegible] పత్రికా [illegible]

స్థానికవృత్తాంతములు

[illegible]

పరిపాలకుల కొరకు

[illegible]

గ్రామ సమాచారములు

మంథెన

[illegible]

[illegible]

[illegible]

ఖుసుము మెట్టు

[illegible]

నల్గొండ

[illegible]

"భారతకేసరి" పెహిల్వాన్ గామా

జిబిస్కో నోడించిన పెహిల్వాన్ చరిత్ర

వీరు తమ బాల్యావస్థయందే తమతండ్రిని గోల్పోయిరి. అప్పటినుండియు తమ తల్లిగారితోబాటు చాల కష్ట జీవనమును గడుపుచు వచ్చిరి. వీరికి తినుటకైన సరియైన భోజనము దొరకుటయు కష్టముగ నుండెను. అయినను, వీర మల్లులని ప్రఖ్యాతి వడసి, యనేకములగు బహుమతులు పొంది, కీర్తిశేషులైన తమతండ్రిగారివలెనే వీరుగూడ మల్ల యుద్ధమందు ప్రఖ్యాతిగాంచు చిహ్నములు వీరియందు బాల్యముననే గోచరించెను. వీరు తమ [illegible] వ ఏటనే మల్లయుద్ధము నభ్యసింప ప్రయత్నముల [illegible] సాగించ నారంభించిరి. [illegible] కాలక్రమమున, వీరి యదృష్ట [illegible] మున, మన భారత దేశమునందు జరిగిన యనేక మల్లయుద్ధపు పోటీలం[illegible] విజయము గాంచిరి.

దిగ్విజయ యాత్ర

భారత దేశమందలి వీర మల్లుల నెల్ల నోడించి, [illegible] యనుపమాన బలవిక్రమములను విజృంభింపజేసి, [illegible] తమ్ములగు ఇమాం బక్షుగారితోగూడ, [illegible] [illegible] సింహనాద మొనర్చి [illegible] అఖిల పాశ్చాత్య మల్లయుద్ధ ప్రవర్తక [illegible] [illegible] ప్రసంగమునకలి నుచ్చి [illegible] విద్వేషిన మల్లవీరుల నెల్లరను, తమతో యుద్ధమునకు [illegible] పిలిచిరి. కాని ఆవచ్చినవారిలో ప్రసిద్ధ [illegible] డాక్టర్ రోలర్, జాన్ లామ్బు, హేకన్ స్మిట్ [illegible] మన గామాగారి [illegible] వారు మేక [illegible] ధైర్యమును వెల్లడిచేయుచు [illegible] [illegible] [illegible] పోరాడు' మని పిలువబడుట తరువాత [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లతో పోరాడించి తీర్మానించిరి.

వీరియొక్క పోరాటమందు

[illegible] ప్రథమమున [illegible] శిష్యులతో పోరాడుమని చెప్పిన వీరుల కిది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రథమమున డాక్టర్ మల్ల [illegible] [illegible] [illegible] [illegible] గామాగారు, మల్ల [illegible] [illegible] సంధించుటలకి [illegible] [illegible] చమత్కారముగ [illegible] వీరుని మొదటిసారి [illegible] నిమిషములలో [illegible] పట్టిగోట్టించి, చిత్తుజేసిరి. రెండవసారి 2 నిమిషములలోనే 'చిత్తు' చేసి వెల్లికిల పండబెట్టిరి. అట్లే హేకన్ స్మిట్ గారినిగూడ నోడించిరి. పిమ్మట [illegible] [illegible] వీరులపై [illegible] [illegible] "చిరాతో [illegible] 2 కేదమ్ములో [illegible] గంటలలో బండబెట్టెదం" [illegible] పిలిచిరి. కాని వారు [illegible] [illegible] [illegible] [illegible] ప్రశాంతస్థాన మొనర్చిరి. వీరి వైచిత్రమంత [illegible] 'ఛాంపియన్ ఆఫ్ ఛాంపియను' పత్రికలో చిత్రితమైన బాహ్య [illegible] ప్రకటించబడెను. తదనంతరము, "స్విట్జర్లాండు" ప్రాంతపు మల్ల వీరులు వీరి యెదుర్చి [illegible] [illegible]

తో గ్రుహాయోన్ముఖులైరి. వీరి తమ్ముడగు ఇమాం బక్షుగారు, ఇటలీదేశపు వీరుడగు 'జాన్ లామ్బు' గారిని యవలీలగ నోడించిరి.

జగదేక వీరుడు

కడపట, ప్రపంచమంతయు పేరెక్కిన పోలాండ్ వీర మల్లుడగు స్టానిస్లాస్ జిబిస్కో గారు, ఈ గామా గారికి తటస్థమయిరి. వీరిరువురి పోరాటమున కనేక వేలమంది జనము గుంపులు గుంపులుగ నరుదెంచిరి. అప్పుడిరువురును రంగమున ప్రవేశించగా, గామాగారు తన [illegible] భుజాదండము లతో నతనిని క్రిందజేసి తాను మీదనుండిరి. అంతటితో "జగదేక వీరమల్లు" డను బిరుదు నామము వీరికి ప్రసాదింప బడెను.

వీరపరాక్రమము

ఇట్లు తమ యనుపమ పరాక్రమమును ప్రదర్శించి [illegible] దిగ్విజయమును గొన్న పిదప బలులగు గామాగారును వారి సోదరులగు ఇమాం బక్షుగారును మరల తమ పవిత్ర మాతృదేశమగు భారత దేశమునకు మరలి రాగా వారిని పాటియాలా మహారాజా గారనేక [illegible] [illegible], వారికి [illegible] [illegible] [illegible] మాస వేతనము నసంగ [illegible]

పేగు బ్లేగు సీను

వైద్యరత్న
పండిత డి. గోపాలాచార్యులవారి సుప్రసిద్ధ
ఆయుర్వేద ప్లేగు ఔషధములగు

హైమాది పానకము

శతధౌతఘృతము

30 సంవత్సరముల [illegible] [illegible] [illegible] [illegible]
ప్లేగు [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]

సీసాలు 1కి రు 2—2—0
[illegible] [illegible] [illegible]

భృగువటి

[illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] కిన, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పెగ వ్యాధికి 24 గంటలలో గుణమగుపడును. వెల [illegible] 1కి రు 6—12—0 కేటలాగు కోరినవారికి [illegible] పంపబడును. ముఖ్యమైన [illegible] [illegible]

ఆయుర్వేదాశ్రమము

151, గోవిందప్పనాయక వీధి జి.టి.
పోస్టుబాక్సు నెం 287, మదరాసు

విజ్ఞప్తి

సుజాత సంచికలు తమకు ముట్టుటలేదని పలువురు చందాదారులు వ్రాయుచున్నారు. [illegible] పట్టిక ప్రకారము ప్రతి చందాదారునకు పంపబడుచునే యున్నవి. కనుక ఎవరికైన అందకపోయినచో, అది టపాల్వారి దోషమని తెలియవలసి యుండును. ఇట్టి స్థితిలో చందాదారులు తెలుపుచున్న [illegible] [illegible] నెల [illegible] అందగానే మా కార్యస్థానమునకు కొత్తవ్రాసి తెలియజేసి, తాముకు టపాల్వారికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అట్లు [illegible] నెలల [illegible] యూరకుండి, ఒకేసారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేరలేదని వ్రాసినచో, పాతసంచికలు నిలువ యుండుట కష్టము గనుక మేము మా చందాదారుల కోరికలు నెరవేర్పజాలక పోవుచున్నాము. [illegible] చేసి మా చందాదారులీ విషయమును గమనింప ప్రార్థితులు.

సుజాతకు రెండవ సంవత్సరము మొదలుకొని [illegible] [illegible] [illegible] చందాదారుల [illegible] మా [illegible] [illegible] ప్రార్థకులు.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వ్రాయుచున్నాము.

శ్రీ సుజాత [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] } [illegible] [illegible] [illegible]

ఇంద్రజాలము మహేంద్రజాలము

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మనుష్యుని మాయముచేయుట, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సమాధియగుట, శరీరము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నవి [illegible] [illegible] [illegible] వెల రూ 1.

చమత్కార గణితము

([illegible]) ఇందులో విచిత్రవినోద, మనో గణితములు, సమస్యలు, చిక్కు ప్రశ్నలు, యుక్తి, [illegible] [illegible], గణితావధానము గలవు. [illegible] [illegible] కలుగును ప్రతివానివద్ద నుండదగిన పుస్తకము. వెల రూ 1

పి. ఆర్. జనార్ధనం నాయుడు,
ఒంగోలు, (గుంటూరు)

హైదరాబాదు బజారు ధరలు.

వేలూరి లింగయ్య అండ్ సన్సు
వర్తకులు, కమిషన్ ఏజెంట్లు
ఉస్మానుగంజు హైద్రాబాదు. (దక్కన్)

ధరలన్నియు హాలీలు.
పల్లా— ౧౨౦ సేర్ల తూకం
సేరు—౮౦ తులములు.

(మాఘ బ॥ ౫)

కందిపప్పు	రు॥	౨౯	౮	౦
అంకపప్పు		౧౫	౨	౦
మినుపపప్పు		౨౩	౦	౦
పెసర పప్పు		౨౩	౦	౦
కిరికెనిగ పప్పు		౨౨	౦	౦
శనిగపప్పు		౨౩	౦	౦
జలాలియాగోధుమలు		౨౩	౦	౦
పిశిగోధుమలు		౨౨	౦	౦
కరబతిగోధుమలు		౨౩	౦	౦
బక్సగోధుమలు		౨౬	౮	౦
మక్కాగోధుమలు		౨౨	౮	౦
నావకరాంబియ్యము కొ॥		౨౨	౦	౦
నావకరాం ,, పా॥		౩౦	౦	౦
ఉల్లిగడ్డ		౩—౪ వరకు		
ఎల్లిగడ్డ కేం౧౨		౫—౬ ,,		
మంచినూనె కేం౧౨		౬	౮	౦
శాలా		౯	౦	౦
పిసోటిబియ్యము		౪౦—౫౦ వరకు		
ఆరుకోటుబియ్యము పాతవి		౨౮	౦	౦
ఉంకలు మందం		౧౨	౧౧	౦
శనగలు మందం		౧౫	౮	౦
పులుపలు		౮	౦	౦
ధనియాలు కేం౧౬		౪—౫ వరకు		
వెండి తు ౧౦౦		౬౯	౧౨	౦
బంగారంతు॥౧ కి		౨౫	౧౨	౦
సావును		౧౩	౬	౦
కోట్లు		౧౪	౧౦	౦
హుండి		౧౫	౧౦	౦
ఫ్యాకటరీ బియ్యము		౨౩	౦	౦
ఆరుసన్న బియ్యము		౨౪	౮	౦
గవుడబియ్యము		౨౧	౦	౦
తెల్ల జొన్నలు		౧౬	౦	౦
పచ్చజొన్నలు		౧౦	౦	౦
సద్దలు		౧౧	౦	౦
మినుములు		౧౩	౧౧	౦
నెయ్యి కే ౪౦		౬౦	౦	౦
ఎన్డుమిరిచి కొత్తవి		౨౭—౨౮ వరకు		
చింతపండు		౨౫	౦	౦
కాలి గోతాలు చే॥ ౧౦౦		౪౯	౦	౦

అమ్మకమునకు మంచిభూమి

హిమాయత్ సాగరు ప్రాజెక్టు క్రింద

(1) 10 ఎకరములు (5 ఎకరములు తరి, 5 ఎకరములు ఖుష్కీ) హైదరాబాదునకు పడమర 6 మైళ్లలో వున్న బుద్వేలు గ్రామములో వున్నది. ఖరీదు ఎకరము 200 రూ॥ వంతున రూ॥ 2000 పిటివసతి చాల బాగున్నది.

(2) 12 ఎకరములు, (7 ఎకరములు తరి + 5 ఎకరములు ఖుష్కీ) హైదరాబాదుకు, సికింద్రాబాదుకు 5 మైళ్ల తూర్పున యున్న వుప్పల్ గ్రామములో యేటి కాలవ క్రింద వున్నది. హైదరాబాదు డ్రెయినేజి పారుదలకై మైనము తీర్ పిటి సప్లయి కాగల, ఖరీదు ఎకరము 125 రూ॥ వంతున రూ॥ 1500.

(3) (40 + 80) మొత్తము 120 ఎకరముల ఖుష్కీ భూమి రెండు సలములలో, గట్కేశ్వరము రైలు స్టేషనుకు, 3 నుంచి 4 మైళ్ల తూర్పున యున్న యేదులాబాదు గ్రామములో యున్నది. ఖరీదు ఎకరము 30 రూ॥ వంతున రు 3600

వివరములు కోరువారు, యింగ్లీషులోగాని, తెలుగులోగాని వ్రాయకోరుతాను.

డి. శ్రీయాళవందారు నాయుడు
5332 రజమెంటు బజారు,
సికింద్రాబాదు

మిల్లర్సు టింబరు అండు ట్రేడింగు కంపెని లిమిటెడు

మిల్లర్ క్రూడ్ ఆయిల్, ఇంజనులు, పంపులు, పిండివిసురు యంత్రములు,
మిల్లర్ నున్నముమిసురు యంత్రములు, టార్ బాయిలరులు.

కోత రంపములు.

పుల్ వైబ్రైజరులు, చుపొడిచేయు యంత్రములు, ఉక్కు తలుపులు, కిటికీలు,
కాంక్రీటు, తోలు, బ్లాకు మెషినులు.

మిల్లర్ ఏర్ కంప్రెసరులు
,, క్లాసిక్ ట్రక్ ట్రాక్టరులు
,, ఎలక్ట్రిక్ జెనరేటింగ్ సెట్టులు
,, స్టీలు కాంక్రీటు బండ్లు
,, స్టీలుహ్వీలు బారోస్

మిల్లర్ సెంట్రిఫుగల్ గంపింగ్ యునిట్సు
,, స్టోన్ క్రషర్సు
,, రోడ్ రోలర్సు
,, పోర్టబల్ ఎలవేటర్

ఏజెంట్సు—
సి. వరదరాజు మొదలియార్
సికింద్రాబాదు.

ప్రభుత్వావసరము పూర్తిజేయుడు.

ప్రపంచమునందన్ని నస్థలను డాడ్జి బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్సు టనునందును, బొంబాయి నగరమునను, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. తపాలు శాఖ వారును ఆస్ట్రేలియా గవర్నమెంటు ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడవలెనని చెప్పిన తరువాతనే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును బలమైన శరీర భాగములును కలుగచేయబడి చాల ప్రయోజనకారి యగునట్లు చేయబడును. అనేక ఇతర రకముల బండ్లకన్న డాడ్జి బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయము గలవియును, అని చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును ధరలు తెలియ గోరువారును, ఇతర వివరములకు వ్రాయవలయును.


బొంబాయి సైకిలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కన్.)

టెలిగ్రాం:—మోటర్ స్పష్ప.

టెలిఫోను ౨౦ ...




The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS MOTOR CARS



ఎలిఫెంట్ వర్జీనియా సిగరెట్లు

కొఱకు

మీరు పొగాకు వర్తకుని ఎల్లప్పుడు విచారించుడు

—:o:—

మెసర్సు తామస్ బేరు అండు సన్సు
(ఇండియా) లిమిటెడ్

వారిచే తయారు చేయబడినవి.

౧౦ సిగరెట్ల డబ్బాగకి కల్దారు ౦—౨—౩

మీసొమ్మున కమితమగు విలువ లభించును.

అమృతాంజనము.



అన్ని నొప్పులకు వజ్రాయుధము.

చక్కని డబ్బీ సీసా ... ౧కి
రు. ౦-౧౦-౦

డజను డబ్బీలు ... రు. ౬-౮-౦

అమృతాంజనము
డిపో
౬, ౭ తంబుచెట్టివీధి. మద్రాసు
౧౦౫ ఫిరోజ్షా, బొంబాయి

నా. గౌరీశంకరవర్మ అండు కో

మావద్ద సంస్కృతాంధ్ర, గ్రంథములును వైదిక, జ్యోతిష, వైద్య, నాటక, పద్యకావ్యములును, ఇంగ్లీషు, ఉర్దు, స్కూలు పుస్తకములును, వాఙ్మయ సమస్త గ్రంథములును దొరకును, పుస్తకములను వి. పి. గా, పంపగోరువారు సగము పైకము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలయును. రెడ్డిరాణి నిర్లయ చంద్రికయును 1928 సంవత్సరపు హారాణీ అండు కో, డైరీలును అమ్మబడును.

ఆంధ్ర బుక్కు డిపో,
౫౬౬-, శనిదెన్ని పెద్దగడియారపు చౌరస్తా దగ్గర
హైదరాబాదు దక్కన్.

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
సుల్తాను బజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.